క్లుప్తంగా

పారిశుద్ధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



పెదవేగిలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌మనోజ్

పెదవేగి : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత –పారిశుద్ధ్యం మెరుగుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పెదవేగి ఎంపీడీవో జి రాజ్‌మనోజ్ కోరారు. పెదవేగి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని, గ్రామాల్లోని రహదారుల వెంబడి చెత్త కుప్పలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నుంచి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలని, ఆ ఎరువు అమ్మకాల ద్వారా పంచాయతీలకు, ఆదాయాన్ని సృష్టించాలని కోరారు.ఈ సమావేశంలో ఈవోపీఆర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోపన్నపాలెం ఉపసర్పంచ్‌గా తోట పద్మారావు



ఉపసర్పంచ్‌గా ఎన్నికైన తోట పద్మారావును సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

దెందులూరు: గోపన్నపాలెం పంచాయతీ నూతన ఉపసర్పంచ్‌గా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట పద్మారావును గురువారం పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒప్పందం ప్రకారం హేమసాగర్ పదవీకాలం ముగియడంతో పద్మారావును తదుపరి నూతన ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, నాయకులు కొండేటి హనుమంతు, కొండేటి గంగాధరబాబు, మాగంటి కృష్ణమోహన్, వీరంకి సత్యనారాయణ, మోర్ల సుబ్బారావు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు ఉన్నారు.

రాఘవన్‌కు డీఎల్‌పీవోగా పదోన్నతి



జీఎల్‌ఎన్‌వీ రాఘవన్

భీమడోలు: భీమడోలు మండల పరిషత్ విస్తరణాధికారిగా విధులను నిర్వహిస్తున్న జీఎల్ ఎన్‌వీ రాఘవన్ రంపచోడవరం డివిజనల్ పంచాయతీ అధికారిగా పదోన్నతి లభించింది. గురువారం ఉత్తర్వులను అందుకున్నారు. ఈవోఆర్‌డీ పని చేస్తున్న జీఎల్‌ఎన్‌వీ రాఘవన్ కొన్ని నెలలుగా ఎంపీడీవో ఇంచార్జి బాధ్యతలు చేపడుతున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు తమ వంతు కృషి చేస్తూ మండలాన్ని జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చారు. పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్ కమీషనర్ జీఎల్‌ఎన్‌వీ రాఘవన్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజనల్ పంచాయతీ అధికారిగా నియమించారు. పదోన్నతి పొందిన జీఎల్‌ఎన్‌వీ రాఘవన్‌కు సీనియర్ అసిస్టెంట్ పీఎస్‌ఎస్ సింహాద్రిరావు, గ్రామకార్యదర్శులు, కార్యాలయ సిబ్బందిలు కలిసి అభినందలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ నుంచి కొత్త బస్టాండ్ వైపు వెళ్లే రోడ్డులో ఎన్‌ఆర్‌పేట ప్రధాన రహదారిలో బుధవారం రాత్రి నడిచి వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి ఏలూరు జీజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయస్సు కలిగి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసిన వారు త్రీటౌన్ స్టేషన్ ఫోన్ నెంబర్ 08812 223833కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

బుట్టాయగూడెం: సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని డీఎల్‌డీఓ ఎం.రాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం అలివేరు, దొరమామిడి సచివాలయాలను ఆయన గురువారం సందర్శించారు. సిబ్బంది వివరాలు, ప్రజలకు అందుతోన్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులు ఉంటే గుర్తించి వెంటనే ఆన్‌లైన్‌లో వారి వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. దొరమామిడి శివారులో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.

నడి వేసవిలో ముసురు

- అన్నదాతల ఉసూరు
- నాలుగు రోజులుగా విడవని వర్షం
- ఉప్పును వెదజల్లుతున్న రైతులు



వర్షాలకు తడవకుండా ధాన్యం బస్తాలపై బరకాలు కప్పిన దృశ్యం



గణపవరం ఏలూరు రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

గణపవరం: నడివేసవిలో తొలకరి వాతావరణం రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. రబీ మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్న సమయంలో అకాల వర్షాలు రబీ మాసూళ్లకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఇప్పటికే 70శాతం రైతులు వరికోతలు పూర్తి చేసి, ధాన్యం ఒబ్బిడి చేసుకున్నారు. ధాన్యంలో తేమ శాతం తగ్గించడానికి ఎండబెట్టుకుంటున్న సమయంలో అకాల వర్షాలకు చాలావరకూ ధాన్యం తడిసిపోయింది. రైతులు ధాన్యం రాశులు, బస్తాలనెట్లు తడవకుండా ఎక్కడికక్కడ టార్పాలిన్‌లు, ప్లాస్టిక్ బరకాలు, గడ్డి కప్పి కట్టుదిట్టం చేసుకున్నారు. రాశుల అడుగుభాగంలోకి నీరు చేరకుండా రాశులచుట్టూ పిల్లకాల్వలు ఏర్పాటు చేసుకున్నారు. కొస్తతెరిపి ఇస్తే ఆఘమేఘాలమీద ధాన్యం పట్టుబడులు చేసి మిల్లులకు తరలిస్తున్నారు. ఇంకా కోతలు కోయని రైతులు వాతావరణ ప్రభావంతో కోత వాయిదా వేసుకున్నారు. గత ఐదారు రోజుల నుంచి విడువకుండా వర్షం పడుతూనే ఉంది. బుధవారం, గురువారం కూడా ఒకమోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కాసేపు ఎండ, కాసేపు వాన అన్నట్లుగా ఉండటంతో రైతులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. ధాన్యం రాశులు కూడా ఎండబెట్టుకునే అవకాశం లేకుండా ఆకాశం మేఘావృత్తమై ఉంటుంది. దీనితో రైతులు ఎండ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మరో రెండు రోజులు భారీవర్షాలు, ఈదురుగాలులు వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించడంతో మిగిలిన రైతులు వరికోతలు నిలిపివేశారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోతకు సిద్ధంగా ఉన్న పైరు చాలాచోట్ల నేలపై పడిపోయింది. రైతులు వరిని నిలబెట్టి కట్లు వేసుకుంటున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో దాదాపు 24 వేల ఎకరాల్లో రబీ సాగు చేశారు. ఇప్పటివరకూ సుమారు 18వేల ఎకరాల్లో మాసూళ్లు పూర్తయ్యాయి. మిగిలిన వరి కోతకు సిద్ధంగా ఉన్నా వాతావరణ ప్రతికూలత కారణంగా కోయకుండా వేచి చూస్తున్నారు. గణపవరం, నిడమర్రు మండలాల్లో 80శాతం మాసూళ్లు పూర్తికాగా మెట్టప్రాంతమైన భీమడోలు, ఉంగుటూరు మండలాలలో 75శాతం మాసూళ్ళు పూర్తయ్యాయి. గోనెసంచులు, ధాన్యం రవాణాకు వాహనాలు అవసరానికి సరిపడ సిద్ధంగా ఉన్నా, వాతావరణం కారణంగా ఎగుమతులు మందంగా జరుగుతున్నాయి.

ఎంపీపీల సంఘం జిల్లా కార్యదర్శిగా సుమలత



దెందులూరు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత

దెందులూరు: ఎంపీపీల సంఘం జిల్లా కార్యదర్శిగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, దెందులూరు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా దెందులూరులో ఎంపీపీ విలేకరులతో మాట్లాడుతూ దివంగత తన భర్త బొమ్మనబోయిన నాని ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, నాయకులు, కార్యకర్తల సహాయసహకారాలతో మండలంలో సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. జిల్లా కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు ఎంపీపీలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- పెదనిండ్రకొలనులో రెండవరోజు ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పరిపాలనతో ప్రజల మన్ననలతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం పెదనిండ్రకొలను గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలు రెండవ రోజు కొనసాగాయి. దీంతో నియోజకవర్గంలో 149వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబును గ్రామస్తులు పుష్పగుచ్ఛంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. కుల మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ప్రతి కార్యకర్త చెప్పగలుతున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తక్షణం పరిష్కరించేలా గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఆయా లబ్ధిదారుల ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ స్టికర్లను పార్టీ నేతలతో కలసి ఆయనే స్వయంగా అంటించారు. జెడ్పీటీసీ కోడే కాశి, వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామా పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, సర్పంచ్‌లు ముగ్గళ్ల యాకోబు, గణసలకృష్ణకుమారి, గణసలకృష్ణకుమారి, మాజీ ఎంపీపీ కలిదిండి సోమరాజు, వైస్ ఎంపీపీలు బండి రమణ విస్సాకు, సమయం వీరరాఘవులు, ఎంపీటీసీలు దూసనపూడి సత్యానారాయణ, చినమిల్లి నరసింహమూర్తి, ముదునూరి త్రివేణి , సొసైటీ అధ్యక్షుడు దాట్ల శివ, మాజీ సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు అల్లాడ అబ్బులు, ఆవాల రాంబాబు, నేతలు వాసురాజు, మాదాసు సుబ్బరావు, కొడవర్తి కృష్ణ, ఆర్బీకే చైర్మన్ పుప్పాల కొండయ్య తదితరులున్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

దెందులూరు: మండలంలోని సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వీరమాచినేని రవిబాబు, వెంకటలక్ష్మి దంపతులు తమలపాకులు, నెయ్యి, పాలతో పూజలు చేసి భజనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



గుండుగొలనులో స్వామి వారికి నూతనవస్త్రాలు, తలంబ్రాలు తీసుకుని వస్తున్న దృశ్యం

భీమడోలు: గుండుగొలనులో వేంచేసియున్న దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం బుధవారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. ఆలయ వేదిక వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని వేడుకను అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తిలకంచి ముంత్రముగ్ధులయ్యారు. మంగళ వాయిద్యాల, అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం వైభవోపేతంగా జరిగింది. సాంప్రదాయంగా స్వామి వారికి శ్రీమొగ్గ బాబు బంగారు లక్ష్మీ నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ మామిళ్లపల్లి కాశీహనుమాన్, కాశీకుమార్ కుటుంబ సభ్యులు స్వామి వారికి నూతన వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అర్చకులు కృష్ణమాచార్యులు, మంగపతి ఆచార్యులు, సుధీరాచార్యులు, ఫణిచార్యులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి కల్యాణాన్ని జరిపించారు. తలంబ్రాలు పోసారు. ఆలయంలో పలువురు దంపతులు కల్యాణ పీఠాలపై ఆశీస్సులయ్యారు. దీనితో గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా హోరెత్తింది. ఆలయ ఈవో డి.శంకరరావు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటి నిర్వాహకులు వగ్వాల మీనాకుమారి అచ్యుతరామారావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన జగనన్న విద్యా కానుక కిట్లు



భీమడోలులో పుస్తకాలను వేరే చేసే పనిలో నిమగ్నమైన ఎస్‌ఎస్‌ఏ సిబ్బంది

భీమడోలు: మండలానికి జగనన్న విద్యా కానుకలో భాగంగా జాతీయ పాఠ్యపుస్తకాలు గురువారం చేరుకున్నాయి. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిమండల స్టాక్ పాయింట్‌కు ఒకటవ తరగతి నుంచి 9వ తరగతివరకు గల పాఠ్యపుస్తకాలు చేరాయి. వాటిని తరగతులు, సబ్జెక్ట్ వారీగా పుస్తకాలను వేరు చేసే పనిలో సీఆర్‌పీలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు నిమగ్నమయ్యారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి జగనన్న విద్యా కానుక కిట్లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఆ దిశగా తగు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో మండలానికి తొలి విడతగా జగనన్న విద్యా కానుకలో భాగంగా మండల వ్యాప్తంగా 45 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ, గురుకుల పాఠశాలల్లోని 4200 మంది బాలబాలికలు చదువుకుంటున్నారు. వారికి 66,992 పుస్తకాలు లక్ష్యంకాగా ప్రస్తుతం 16,920 పుస్తకాలను అందించారని ఎంఈవో డి.సాంబశివరావు తెలిపారు. మిగిలిన పుస్తకాలు రెండు విడతలు వస్తాయని, పుస్తకాలు నేరుగా పాఠశాలలకు చేర్చేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.

హెచ్చరికలతో రైతన్నల బెంబేలు



భీమడోలులో రోడ్లపై బరకాలు కప్పి ఉన్న ధాన్యం రాశులు

భీమడోలు: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆరుగాలం పండించిన పంటను కాపాడుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. గురువారం ఆకాశం మేఘావృత్తం కారుమబ్బులు, ఉరుములు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. పలు చోట్ల జల్లులు కురవడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. మండలంలో 13వేల ఏకరాల్లో వేసిన రబీ సాగు సిరుల పంట పండించింది. దీనితో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుండగా ధాన్యం సకాలంలో మిల్లులకు చేరకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం రాశులను బరకాలు, టార్పాలిన్లతో కప్పుకుని సంరక్షించుకుంటున్నారు. రైతులకు అదనపు ఖర్చుకు వేలాల్లో ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా మిల్లులకు చేరాల్సిన రబీ ధాన్యం 40శాతం ఉండడంతో వాటిని ఏవిధంగా సంరక్షించుకోవాలన్న ఆందోళనలో రైతాంగం మదనపడుతుంది. రోడ్లపై ఖాళీ స్థలాలు, పొలాలు, కాల్వ గట్లపై ధాన్యాన్ని బస్తాల్లో నింపి లారీల్లో మిల్లులకు పంపేందుకు వాటిని సిద్ధం చేశారు. అధికారులు సంచులు ఇవ్వడంతో ధాన్యాన్ని బస్తాల్లో నింపుకునే పనిలో ఉన్నారు.

పూర్తయిన జానంపేట-ముండూరు రహదారి



సర్వాంగ సుందరంగా ముస్తాబైన జానంపేట-ముండూరు రోడ్డు

పెదవేగి : జగనన్న ఆశీస్సులతో, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి నాయకత్వంలో దెందులూరు నియోజకవర్గ రోడ్లకు మహర్దశ కలిగిందని పెదవేగి మండలం సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్ అన్నారు. పెదవేగి మండలం జానంపేట నుంచి వయా జగన్నాథపురం, కవ్వగుంట, లక్ష్మీపురం మీదుగా ముండూరు 7వ మైలు వరకు 14 కిలోమీటర్ల మేర రూ 3 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో వేసిన రోడ్డు సర్వాంగ సుందరంగా తయారైంది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితం వేసిన ఈ రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేశారని చెప్పారు. గత కొన్నేళ్లుగా రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి ఆయా గ్రామాల ప్రజలు, వాహనచోదకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని సతీష్ తెలిపారు.

గ్రామ పంచాయతీలు మెరుగైన సేవలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని

దెందులూరు: గ్రామ పంచాయతీలు సమస్యల పరిష్కార వేదికలుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వారధిగా మెరుగైన సేవలందించాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గురువారం గోపన్నపాలెం గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశం గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కార్యదర్శి యోహోషువా ఇప్పటివరకు వివిధ పథకాలు, వివిధ వార్డుల్లో జరిగిన అభివృద్ధిలో వార్షిక నివేదిక చదివి వినిపించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన కామిరెడ్డి నాని మాట్లాడుతూ వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, గ్రామంలో సమస్యలు ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి మాట్లాడుతూ తమ పంచాయతీకి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, కామిరెడ్డి నాని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయ, ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలతో తమ గ్రామం ఎంతో గుర్తింపు పొందిందన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, వార్డు మెంబర్లు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండేటి గంగాధరబాబు, నాయకులు మాగంటి కృష్ణమోహన్, మోర్ల సుబ్బారావు, వీరంకి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, రాజు తదితరులున్నారు.

కొల్లేరు భూముల సమస్యలు పరిష్కరిస్తాం



ప్రత్తికోళ్లలంక గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: ఏలూరు మండలం ప్రత్తికోళ్లలంకలో కొల్లేరు భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. టీడీపీ నాయకుల కుట్రల వల్ల గ్రామ ప్రజల భూములు వివాదాస్పదమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాస్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కొల్లేరు గ్రామాల్లో తవ్వకాలు చేపట్టే వారి నుంచి ఎమ్మెల్యే రూ.కోట్లు దండుకుంటున్నారంటూ టీడీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దమ్ముంటే ఆరోపణలు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. సోమవారం నుంచి మూడురోజుల పాటు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తానని చెప్పారు. కార్యక్రమానికి ముందే అటవీ, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేస్తుంటే, టీడీపీ నాయకులు రూ.కోట్లు దండుకుంటున్నారంటూ అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. తొలుత సర్పంచ్ ఘంటసాల మహాలక్ష్మీరాజు భూసమస్యలు, వైస్ ఎంపీపీ బలే సత్యప్రసాద్ గ్రామాభివృద్ధి గూర్చి ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో జగనన్నకాలనీ లెవిలింగ్ పనులు పరిశీలించారు. ఆర్డీఓ పెంచల కిషోర్, డీఎస్పీ పైడేశ్వరరావు, అటవీశాఖ రేంజర్ ఎస్వీకె కుమార్ కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సోమశేఖర్, ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు, జెడ్పీ వైస్‌చైర్మన్ ఆనంద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే మరడాని రంగారావు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన అరట్లమ్మ అమ్మవారి జాతర



బావాయిపాలెంలో అరట్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: బావాయిపాలెంలో ఈనెల1 వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అరట్లమ్మ అమ్మవారి ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం గురువారంతో వైభంగా ముగిసింది. గ్రామ భక్తుల సహకారంతో రూ30లక్షలతో ఈ ఆలయంను ఇటీవల పునః నిర్మించారు. ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో 2వేల మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.